# ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు....


వివరాలు లోపలి పేజీల్లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## అంకిత భావంతో విధులను నిర్వర్తించాలి

**పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**





**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మంది ఇందులో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు, అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 156 మంది ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మ్‌డ్ మహిళా కానిస్టేబుళ్లు,వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని శనివారం రోజున కమీషనరేట్ కు రావడం జరిగిందని, అనంతరం వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరమైన మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజల మొన్న నలు పొందాలని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని అన్నారు.

**శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి :**కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు ఎదిగి ప్రజల, అధికారుల మన్ననలు పొందుతూ విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఎస్సై షరీఫ్ ను పదవి విరమణ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలలతో రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, ఉద్యమంలో ఉన్నప్పుడు తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తుంచుకొని శేష జీవితం ప్రశాంతంగా గడపాలని, పదవి విరమణ అనంతరం ప్రభుత్వం నుండే వచ్చే సదుపాయాలను తక్షణమే అందేటట్లు చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎ ఆర్ ఏసీపీ సుందర్ రావు, ఎఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరిండెంట్ల ఇంద్ర సేనా రెడ్డి, సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సరికాదు...

### ప్రాణాలుపోతున్నా పట్టించుకోరా?..విద్యాకమీషన్ ఎక్కడ..?

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది..? గురుకుల,సంక్షేమ హాస్టల్లు,జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వమపక్ష విద్యార్థి సంఘాలు(ఏఐఎస్ఎఫ్),(ఎస్.ఎఫ్.ఐ) (పి.డి.ఎస్ యు) నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేయడం జరిగింది.ఈ కార్యకక్రమంలో ఎఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్,పి.డి.ఎస్.యు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్,ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా ఉపధ్యాక్షుడు కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సందర్శన : కలెక్టర్

**ప్రజాపక్షం / మాక్లూర్:**మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్తాయిలో సందర్శించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్‌ను, నర్సింగ్ విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాలు పూర్తిస్తాయిలో జరిగాయా? బోధనా తరగతులు సక్రమంగా కొనసాగుతున్నాయా అని ఆరాతీశారు. నర్సింగ్ కాలేజ్, స్కూల్ చుట్టు ప్రహరీగోడ, ప్రధాన రహదారి నుండి కాలేజీ వరకు రోడ్డు నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కంపోనెంట్ నిదులతో రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంజూరీ లభించిన పనులను తక్షణమే ప్రారంభించాలని, వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తిచేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్‌డివో రాజేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోనికా విలాసిని తదితరులు ఉన్నారు.



## నిర్మాణాత్మక సమావేశంలో

# పలు అంశాలపై చర్చ



**ప్రజాపక్షం/మందమర్రి :**స్థానిక సింగరేణి జి.ఎం కార్యాలయంలో ఎఐటియుసి మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో మొదటి నిర్మాణాత్మక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా జిఎంతో గుర్తింపు కార్మిక సంఘం నాయకులు పాల్గొని కార్మికుల సమస్యలపై చర్చించారు. అనంతరం ఏరియా జిఎం దేవేందర్, ఎఐటియుసి నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన క్వార్టర్లు ఎప్పటికప్పుడు మరమత్తులు చేయాలని, యాజమాన్యం కార్మికులకు అందిస్తున్న షూ బాటా కంపెనీవి ఇవ్వాలని, మహిళా కార్మికులకు 3వేల గ్లౌజ్‌లు అందించాలని, ఆర్‌కె ఒసిలో పని చేస్తున్న 190 మంది కార్మికులను అదే స్థానంలో కొనసాగించాలనే పలు అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులకు మెడికల్ అన్ఫిట్, క్యాతనపల్లి, మందమర్రిలో ఉంటున్న ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎ, ఇన్కమ్ టాక్స్ చెల్లింపు లాంటి పలు రకాల సమస్యల గురించి చర్చించి వాటి పరిష్కారానికి నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏజెంట్ రామదాస్, ఐఇడి రాజన్నతో పాటు అన్ని డిపార్ట్మెంట్ అధికారులు, మిట్టపల్లి వెంకటస్వామి, భీమనాథుని సుదర్శన్,కంది శ్రీనివాస్,గోపతిసత్యనారాయణ పాల్గొన్నారు.

## సర్వే ఆన్‌లైన్ వేగవంతం చేయాలి

### అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ పనిని వేగవంతం చేయాలని అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మండల నోడల్ అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న సర్వే కంప్యూటరీకరణను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే ఫారాలలో ఎన్యుమరేటర్లు నమోదు చేసిన వివరాలను కంప్యూటర్‌లో ఎంట్రీ వివరాలను సరి చూశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సర్వే కంప్యూటీకరణ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా పకడ్బందీగా కంప్యూటర్‌లోనమోదు చేయాలన్నారు. వివర్లా ఏవైనా ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. సకాలంలో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

### - అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన...

ప్రజాపక్షం/మంథని;అనేక ఏండ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగులుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం మంథని మండల విద్యావనరుల కేంద్రంలో బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గత ఏడాది హనుమకొండలో జరిగిన సమగ్ర శిక్ష దీక్ష శిభిరంలో పాల్గొన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా ఉద్యోగుల రెగ్యులర్ చేయడం ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని రెగ్యులర్ చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సీఆర్పీల జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మల్లన్న, సౌజన్య, సీఆర్పీలు రాధిక, స్వప్న, సీసీఓ శ్రీనివాస్, పీటీఐలు వీరేశం, ధనుంజయ్, కృష్ణ, చంద్రమౌళి,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల గైర్హాజరు: సమస్యలు పట్టించుకునేదెవరు?



ప్రజాపక్షం/శంకరపట్నం:మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో శనివారం అంబేద్కర్ కమిటీ హాలులో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వారు అధికారులతో మాట్లాడుతూ దళితుల భూములు కబ్జాకు గురవుతున్నాయని డిప్యూటీ తహసీల్దార్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 703లో 16 ఎకరాల 32 గుంటల భూమిని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు సంబంధించిన నిరుపేదలకు కేటాయించిన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారు. అదే సర్వే నెంబర్‌కు చెందిన భూమిని కొందరు కబ్జాదారులు ఎకరాలలో కబ్జా చేన్నారన్నారు. ఈ స్థలాన్ని సర్వే చేయించి నిరుపేదలకు ఇప్పించాలని మోరె గణేష్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపిడివో, ఎస్ఐ, ట్రాన్స్‌కో ఏఈ, అగ్రికల్చర్ ఆఫీసర్, అధికారులు గైర్హాజరవడంతో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు మండిపడ్డారు. బాధితుల సమస్యలు వినదానికి అధికారులే గైర్హాజరైనప్పుడు తాము ఇంకెవరికి చెప్పుకోవాలని వాపోయారు. ఎన్నిసార్లు సమస్యలు చెప్పుకున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా అధికారుల తీరు ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, ఎంపివో ప్రభాకర్, ఆర్ఐ బాలకిషన్, ఏఎస్ఐ సుధాకర్, ఏఈవో , పిహెచ్‌సి డాక్టర్ శ్రావణ్, మాజీ వైఎస్ ఎంపిపి పులికోట రమేష్, మాజీ సర్పంచ్ దాసారపు భద్రయ్య, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎల్లపెల్లి సుధీర్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్, కనకం శంకర్, కనకం నాగయ్య, ఎల్లయ్య, మోరె శ్రీనివాస్ యువకులున్నారు.

## అన్నం పెట్టమంటే అరెస్టు చేస్తారా?

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



ప్రజాపక్షం/రామడుగు:బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కెజిబివిలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను పరిశీలించేందుకు బయలుదేరిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను పోలీసులు అరెస్టు చేసి రామడుగు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ నాయకుడి అరెస్టు విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు స్టేషన్‌కు తరలి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ గురుకుల , పాఠశాల విద్యను రేవంత్ సర్కారు సంక్షోభంలోకి నెట్టిందని, 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టనబెట్టుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని, ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకు సమయం సరిపోవడం లేదని విమర్శించారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రుల ఉసురు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో గోపాల్‌రావుపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, సెస్డ్ కరుణాకర్, గంట్ల వెంకటరెడ్డి, రాగం లచ్చయ్య తదితరులున్నారు.

## మా హయాంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

ప్రజాపక్షం/ముత్తారం : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ హాస్టల్లోని పాఠశాలల ప్రవేశాలకు ఎక్కువగా డిమాండ్ ఉండేదని,నాణ్యమైన భోజనంతో పాటు..ప్రమాణాలతో కూడిన విద్య అందించేవారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను శనివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాఠశాలలో భోజనం తీరును వారు పరిశీలించారు. అలాగే పాఠశాల తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అలాగే పాఠశాలలు కొంతమంది విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతుండగా వారితో విద్యార్థుల అనారోగ్యంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పుట్ట మధు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ కాంగ్రెస్ ప్రభుత్వం పర్యవేక్షణ కొరవడటంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. హాస్టల్లో ఎక్కడ చూసినా కూడా నిర్వాహణ అధ్వాన్నంగా ఉందని,ఎవ్వరూ పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు హాస్టల్లో చదువుకునేందుకు వస్తే విద్యార్థులు చేపని చేపిచ్చి అనారోగ్యానికి గురిచేసిన సంఘటనను మరో మారు గుర్తు చేస్తూ ఇలాంటి సంఘటనలు పునవృతం అయితే సహించేది లేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం పెట్టాలన్నారు.నాణ్యతతో కూడిన భోజనంతోపాటు మంచి విద్యను అందించకూడిన అధ్యాపకులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ చల్ల సమ్మయ్య తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలువోజు రవీందర్,తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో రిలే దీక్షలు




ప్రజాపక్షం/బోధన్:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఆరువేల పెన్షన్ ప్రతి నెల ఐదవ తేదీలోపే ఇవ్వాలని కోరుతూ శనివారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎన్‌పిఆర్‌డి నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే దీక్ష చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు బీడీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఆరు వేలు, వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ ప్రతి నెల ఐదవ తేదీ లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని కోరారు. కొత్తగా దరఖాస్తు పెట్టిన పెన్షన్ దారులకు కొత్త పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నీ పథకాలలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్, కోశాధికారి రామ్ పటేల్, సహాయ కార్యదర్శి సాయమ్మ, గోపాల్ గౌడ్, రాకేష్ వర్మ, శంకర్, సాయిలు, లక్ష్మణ్, సాయిలు, సవిత, లక్ష్మి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు

ప్రజాపక్షం/రామడుగు:మండల కేంద్రంలోని గీత కార్మికుల కోసం గత రెండేళ్ల క్రితం నిర్మించిన కాజ్‌వే బ్రిడ్జి గతేదాది కురిసిన భారీ వర్షాల మూలంగా పూర్తిగా దెబ్బతిని గీత కార్మికులు తాటి వనానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల నుంచి సమస్యను తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. దీంతో శనివారం కాజ్‌వే పై దెబ్బతిన్న చోట మొరం పోయించి రవాణాకు వీలుగా మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎమ్మెల్యే సత్యంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి పురెళ్ల గోపాల్ గౌడ్, కర్ర శ్రీనివాస్, పొన్నం మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షుడు గోనెపల్లి రాజయ్య, డైరెక్టర్లు గుర్రం శ్రీకాంత్, పూరెళ్ల మనోజ్ కుమార్, పూరెల్ల శ్రీకాంత్, గోనెపల్లి పర్శరాములు, పూరెళ్ల తిరుపతి, అనుపురం రాజయ్య, సభ్యులు అనుపురం తిరుపతి, పూరెళ్ల ఆంజనేయులు, శేఖర్ , వెంకటేష్, రాజేశం, లక్ష్మణ్, విజయ్, సాయికుమార్ తదితరులున్నారు.

## రుణమాఫీ చేసినందుకు సిఎంకు రైతుల కృతజ్ఞతలు

ప్రజాపక్షం/ఇల్లందకుంట:ఇల్లందకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు పండుగ వేడుకల్లో భాగంగా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు రుణమాఫీ చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాడు వైఎస్ ఆర్ నేడు రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రుణవిముక్తులను చేశారని స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. పండిన పంటను కొనుగోలు చేసి సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, పెద్ది కుమార్, గూడెపు ఓదెలు, గోపాల్‌రెడ్డి, ఆరె రమేష్ రెడ్డి, బొమ్మిడి సతీష్ గౌడ్, మడెడ్ల రమేష్, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, పరమేష్, తిరుపతి తదితరులున్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

ప్రజాపక్షం/ముత్తారం : సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని తాసిల్దార్ సుమన్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోరుపల్లి గ్రామంలో గల దళిత వాడలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో శనివారం ఏర్పాటు చేసిన పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ సుమన్ పాల్గొని మాట్లాడారు. దళితుల పట్ల ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడిన, వారిని కించపరిచిన,పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని తాసిల్దార్ సూచించారు. అనంతరం ఎంపీడీవో సురేష్ మాట్లాడుతూపౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కులమతాలకు అతీతంగా కలిసి ఉంటేనే పౌరహక్కులను సమానంగా అందరూ అనుభవిస్తారని అన్నారు. సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతొక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సురేష్, ఎంఇఒ ఓదెలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజబాబు, సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్, సీనియర్ సహాయకులు రవీందర్, గ్రామ పంచాయతీకార్యదర్శిరవీందర్‌తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది దళిత కుల సంఘం నాయకుల తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకే జీబ్రా క్రాసింగ్..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :మండలంలోని ప్రధాన రహదారి కూడళ్ళ వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు జీబ్రా లైనింగ్ వేస్తున్నారు.శనివారం గొల్లపల్లిఎల్లారెడ్డిపేట మధ్యగల రహదారిపై రోడ్డుపై ప్రమాదాలు జరుగకుండా ప్రాణనష్టం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నమని ఆర్ అండ్ బీ అధికారులు అన్నారు.వాహనదారులు అతివేగంగా నడుపకూడదని సూచికగా క్రాసింగ్ లైన్లు ఏర్పటు చేస్తున్నామన్నారు.



## మానేరు రివర్ ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత నేత వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్‌లోని మానేరు రివర్ ఫ్రంట్‌కు పెట్టేలా కృషి చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్‌రెడ్డికి సిరిసిల్లలో శనివారం వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా పేదలు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన జగపతిరావు సేవలను ప్రజలు స్మరించుకునేలా కరీంనగర్ నగర పరిధిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## దిలావర్‌పూర్ కెజిబివిని ఎంపిఒ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని శనివారం రోజు ఎంపివొ గోవర్ధన్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. నేరుగా కిచెన్ రూమ్లోకి వెళ్లారు. కూరగాయలు,వంటపాత్రలను పరిశీలించారు. కిచెన్ రూమ్ ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కూరగాయలు ఆకుకూరలు ఎప్పటికప్పుడు తెప్పించాలన్నారు. వంట చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. విద్యార్థులతో కలిసి, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,కస్తూర్బా పాఠశాల ఎస్ఓ అపర్ణ తో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల భోజనం విషయంలో నాణ్యత పాటించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఎప్పటికప్పుడు స్పెషల్ అధికారి తనిఖీలు చేస్తూ ఉండాలని అన్నారు.

## ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు శిరేష్ శర్మ, నరేష్ శర్మ, శేఖర్ శర్మల ఆధ్వర్యంలో పూర్ణ కుంభ స్వాగతం పలికి అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ దంపతులను శాలువా, వస్త్రాలు, ఆంజనేయస్వామి చిత్రపటంతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండా వెంకన్న, కోశాధికారి పిన్న వివేక్, ఉపాధ్యక్షులు డాక్టర్ రమేష్, కమిటీ ప్రముఖులు ఎకరాల శ్రీనివాస్, డాక్టర్ మధు, గడ్డల వెంకన్న, నారాయణమూర్తి, సుధాకర్, నర్సింహమూర్తి, హరి, కృపాల్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను వసూలు వంద శాతం పూర్తిచేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** అస్తి పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో వాణిజ్య, గృహ తదితర పన్నుల వసూలు త్వరితగతిన వందశాతం పూర్తిచేయాలన్నారు. సకాలంలో పన్నులు చెల్లించని వారికి చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు వసూలు చేసిన పన్నులు, బకాయి పన్నులకు సంబంధించి వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేదాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనునిత్యం అన్ని విద్యుత్ దీపాలు సక్రమంగా వెలిగేలా పర్యవేక్షణ ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని అన్ని రకాల వ్యాపారస్తులు తప్పనిసరిగా వాణిజ్య లైసెన్సులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త మంచినీటి కుళాయిల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నడుస్తున్న మహిళాశక్తి క్యాంటీన్ల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు, ఖమర్ అహ్మద్, మనోహర్, రాజేష్ కుమార్ లు మెప్మా పీడి సుభాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎన్‌సిసి క్యాంపునకు ఆల్ఫోర్స్ 'ఇ టెక్నో' విద్యార్థులు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్‌లోని స్థానిక కొత్తపల్లిలో గల ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయ ఎన్.సి.సి క్యాంపుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. విద్యార్థులు దేశం పట్ల నిర్వర్తించే బాధ్యతలను , వారికున్నటువంటి హక్కులను స్పష్టంగా తెలియపరిచినట్లయితే వారు సమాజంలో ప్రగతి ప్రధాన పయనించడమే కాకుండా ఇతరులకు సహాయం చేసినవారవుతారని చెప్పారు. ఎన్‌సిసిలోని కార్యక్రమాలు అద్భుతమైనవి, స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన సాంఘి ఉపాధ్యాయులచే శిక్షన ఇప్పిస్తూ వివిధ విషయాలను సమగ్రంగా తెలియపరుస్తూ సమాజ బాధ్యత వైపు ప్రేరేపిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో పాఠశాలకు చెందిన పి.ప్రసన్న కుమార్ (9వ), బి.సహస్ (9వ) తరగతి విద్యార్థులు త్వరలో అసెంబ్లీలో నిర్వహించబోయే జాతీయస్థాయి ఎన్‌సిసి క్యాంపుకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని, వారు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొని శుభాభినందనలు తెలియజేశారు.



## ట్రస్మా 'గేమ్స్ అండ్ స్పోర్ట్స మీట్ 2024' ప్రారంభం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్‌లో శనివారం ట్రస్మా ఆధ్యర్యంలో ట్రస్మా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2024 ను నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించి జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడ రంగంలో రాణించడం వల్ల భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ విషయాలలో క్రీడా కోట చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు పంతికే శ్రీనివాస్, అన్వర్ నాయకుడు కొంతం గణేష్, మారుతి, ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్స్ అండ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## ఉద్యోగ భద్రత, టైం స్కేల్ కల్పించాలి

### తిర్యానిలో ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన దీక్ష

**ప్రజాపక్షం/తిర్యాని :** విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో శనివారం తిర్యాని మండల విద్యావనరుల కేంద్రం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ సంఘం తిర్యాని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కానుగంటి రాజ్ కుమార్, అన్నం రాజేష్‌లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎస్ఎస్ఎ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. విద్య రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా చాలీ చాలని వేతనాలతో ఎన్నో అవస్థలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత నవంబర్‌లో ఎస్ఎస్ఎ ఉద్యోగులు వరంగల్‌లో నిరసన చేస్తున్న సందర్భంలో అప్పట్లో ప్రతిపక్షం నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎస్ఎ ఉపాధ్యక్షులు పుష్పలత, సహాయ కార్యదర్శి స్వప్న, ఎస్ఎస్ఎ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగులకు టీఎన్జీవోల సన్మానం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్‌లో వివిధ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించి ఉద్యోగుల పదవీ విరమణ ఉత్సవ కార్యక్రమంలో టిఎన్జీవోల ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావులు పాల్గొన్నారు. కరీంనగర్ వాణిజ్య పన్నుల శాఖలో పదవీ విరమణ పొందిన కటకం ఆనందం, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ఓ పదవీ విరమణ పందిన అసదుద్దీన్‌ను , పే అండ్ అకౌంట్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్లుగా పదవీ విరమణ పొందిన రౌతు లక్ష్మయ్యలను టిఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూల బొకేతో సన్మానించారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల అధ్యక్షుడు గుంటి బిక్షపతి శంకర్, సునీత, అసిస్టెంట్ కమిషనర్ హరిచరణ్ రావు, మాదయ్య, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మీందర్ సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, జిల్లా జాయింట్ సెక్రటరీ రమేష్ గౌడ్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, పోలు కిషన్, నాగరాజు, ఒంటెల రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, హస్గర్ ఉన్నారు.




## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

### * సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ సిపిఐ కార్మిక భవనంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూములు నిర్మాణం చేసిన చోట కనీస మౌళిక సదుపాయాలు కల్పించే విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సిరిసిలలలో డబుల్ బెడ్ రూముల పంపిణీ విషయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఈ విషయాన్ని సిపిఐ పార్టీ ఎప్పటి నుండో అనేకసార్లు అధికారులకు విన్నవించినా వారు పెడచెవిన పెడుతున్నారని సమస్య పరిష్కరించే దిశగా ఆలోచనలు చేయడంలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్లలో డబుల్ బెడ్ రూములలో ప్రతి లబ్దిదారుల నుండి కౌన్సిలర్లు మొదలుకుని అధికారుల వరకు డబ్బులు చేతులు మారాయని, 30శాతం మంది అనర్హులై ఉండి ఇండ్లు నివేశన స్థలాలు ఉన్నవారికే డబుల్ బెడ్ రూములు ఇచ్చారని, ఈవిషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అనర్హులను తొలగించి అర్హులైన వారికి డబుల్ బెడ్ రూములు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంలు పంపిణీ చేయకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోనే అర్హులను గుర్తించి వారితో గృహప్రవేశం చేపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, జిల్లా కమిటీ సభ్యులు మీసం లక్ష్మణ్, అజ్జ వేణు పాల్గొన్నారు.

## యువ వికాసం పేరుతో కాంగ్రెస్ దగా

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**ప్రజాపక్షం/ముత్తారం :** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో యువ వికాసం పేరుతో విద్యార్థులను దగా చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ విమరించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శనివారం ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం పేరుతో ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎటుపోయిందని ఆయన ప్రశ్నించారు. ఐదు లక్షల కాదు ఐదు రూపాయలు ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే విద్యార్థులను, యువతను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్‌లో ప్రజలు తిరుగుబాటు చేయడం మూలంగానే ప్రభుత్వం తగ్గిందని ఆయన తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్‌పి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను కొనసాగించడానికి డిసెంబర్ నెలలో 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తింపజేస్తున్నామని, డిఎస్‌పి, ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ,ఎస్టీ వసతి గృహ ప్రిన్సిపాల్ లు,అధికారులు,సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ వసతి గృహాలో చదివే ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన,రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు.మండలాల వారిగా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య,అందిస్తున్న భోజన,వసతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన కూరగాయలు,సరుకులు మాత్రమే వంటకు వినియోగించాలన్నారు.కూరగాయల సరఫరాదారులు వసతిగృహాలకు నాణ్యమైన కూరగాయలు,చికెన్,మటన్,కోడిగుడ్లు,అరటి పండ్లు,పాలు ఇతర సరుకులను సరఫరా చేయాలన్నారు.సరఫరాదారులు అందించిన వస్తువుల నాణ్యతను ప్రిన్సిపాల్ ల్లు పరిశీలించాలని,వస్తువుల నాణ్యత సరిగి లేనట్లయితే వాటిని తిరిగి వెనక్కి పంపించాలని సూచించారు.కుళ్ళిన,నిల్వ ఉంచిన కూరగాయలను నేరుగా నేలమీద ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలని,వంటకు ముందు కూరగాయలను ఉప్పు నీటితో కడగాలని సూచించారు.వంటగది,స్టోర్ రూమ్,డైనింగ్ హాలును ప్రతి రోజు శుభ్రపరచుకోవాలన్నారు.వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ,వంటకు ముందు చేతులు,కాళ్లను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు.వంట చేసే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్,మాస్క్,ఆప్రాన్ ధరించాలని,వంట పాత్రలను డిష్ వాషర్లతో శుభ్రపరచాలన్నారు.విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే అందించాలన్నారు.బియ్యం,పప్పు దినుసులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు.వంట సరుకులు వసతి గృహానికి రాగానే వస్తువుల గడువు తేదీని రిజిస్టర్లలో నమోదు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు తీరిన వస్తువులను వంటకు ఉపయోగించరాదని తెలిపారు.మరుగుదొడ్లను,వసతి గృహ పరిసరాలను ఎప్పటపికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షిస్తూ,విద్యార్థులు,ఉపాధ్యాయులతో మెస్ కమిటీలు నిర్వహించాలన్నారు.షిఫ్టుల వారిగా ఉపాధ్యాయులు వసతి గృహాల్లో బస చేయాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్,డిటిడిఓ ఆంబాజీ,ప్రిన్సిపాల్ ల్లు,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు....

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు శిరేష్ శర్మ, నరేష్ శర్మ, శేఖర్ శర్మల ఆధ్వర్యంలో పూర్ణ కుంభ స్వాగతం పలికి అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ దంపతులను శాలువా, వస్త్రాలు, ఆంజనేయస్వామి చిత్రపటంతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అర్చకులు మహా ఆశీర్వాదం అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండా వెంకన్న, కోశాధికారి పిన్న వివేక్, ఉపాధ్యక్షులు డాక్టర్ రమేష్, కమిటీ ప్రముఖులు ఎకరాల శ్రీనివాస్, డాక్టర్ మధు, గడ్డల వెంకన్న, నారాయణ మూర్తి,నర్సింహమూర్తి, హరి, కృపాల్, అర్చకులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలోని కొందరు ముస్లింలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారు. గ్రామంలో 534 సర్వే నెంబర్ గల భూమిలో కొంతమంది ముస్లింలు అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు ఏర్పాటు చేసుకుని అక్కడున్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి మసీదు నిర్మాణాన్ని చేపడుతున్నారు. రెవెన్యూ అధికారుల నుండి గానీ గ్రామపంచాయతీ నుండి కానీ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కట్టడాన్ని తొలగించాలని విశ్వహిందు పరిషత్ భజరంగ్ ధళ్ మండల శాఖ ఆద్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్ష ప్రముఖ్ ఆడెపు నరేష్, విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు కుంభాకర్ అరుణ్, భజరంగ్ దళ్ మండల కన్వీనర్ ఎనగందుల రమేష్, మండల గోరక్ష ప్రముఖ్ జంగిలి సత్యం, అగ్గిమల్ల భజరంగ్ దళ్ గ్రామ కన్వీనర్ దడిగోపుల అశోక్, బిజెపి నాయకులు ముత్యాల స్వామి, బండారి నరేష్, శివాజీ పాల్గొన్నారు.

# ఎఎన్ఎంలకు వేతనంతో కూడిన సెలవు

**ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధిః** రెండవ ఎఎన్ఎంలకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ప్రధాన కార్యదర్శి ఓమయ్య అన్నారు. శనివారం ఎఐటియుసి ఆధ్వర్యంలో డిఎంఅండ్‌హెచ్ఓ రాజశ్రీని సన్మానించి రెండవ ఎఎన్ఎంలకు సంబంధించి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ వైద్య విధాన రంగంలో పని చేస్తున్న రెండవ ఎఎన్ఎంలకు రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 29న రెగ్యులరైజేషన్‌కు వ్రాతపరీక్ష నిర్వహించటానికి నోటిఫికేషన్ ఇచ్చినందున డిసెంబర్ 2 నుండి 29 వరకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, వయస్సురిత్యా పరీక్షకు అర్హత లేని రెండవ ఎఎన్ఎంలకు పది లక్షల లైఫ్ టైం గ్రాడ్యుటి రిటైర్మెంట్ సమయంలో ఇవ్వాలని, 100 శాతం గ్రాస్ సాలరీని తక్షణమే అమలు చేయాలని, పరీక్ష రాసిన కూడా ఉద్యోగం పొందలేనటువంటి వారికి 100 శాతంగ్రాస్ సాలరీ అమలు చేయాలని గతంలో ఇచ్చిన హామీ ప్రకారం మెటీరియల్ ప్రభుత్వమే అందించాలని, అప్లికేషన్ పెట్టే సమయంలో పొరపాట్లు జరిగినందున ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఎంఅండ్‌హెచ్‌ఓకుసమర్పించారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, విజయలక్ష్మి , శశికళ పాల్గొన్నా రు.

# డిచ్‌పల్లి కెజిబివిని సందర్శించిన ఆర్‌జెడి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ శనివారం జిల్లాలో పర్యటించారు. ఆయనతో పాటు గతంలో జిల్లా విద్యాధికారిగా పని చేసిన దుర్గాప్రసాద్ కూడా ఉన్నారు. డిచ్‌పల్లి కెజిబివిని సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గతంలో జిల్లా డిఇఒగా దుర్గాప్రసాద్ ఉన్న సమయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని దీంతో విచారణ చేపడుతున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఆర్జెడీని వివరణ కోరగా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. అలాగే జిల్లా కేంద్రంలోని దారుగల్లీ ప్రభుత్వ పాఠశాలలో విచారణ కూడా చేపట్టినట్లు తెలిసింది.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**ప్రజాపక్షం/నిజాంసాగర్ః** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శనివారం నిజాంసాగర్ మండలకేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఆర్‌పీల అధ్యక్షుడు బి.శ్రీధర్‌కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం విద్యాశాఖలో విలీనం చేసుకుని వారిని రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు కనీస వేతనాలు అమలు చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇస్తున్న సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో సైతం అమలు చేయాలన్నారు. పదవీ విరమణ చేసిన తర్వాత కనీసం ఒక్క రూపాయి చెల్లించకుండా ఇంటికి పంపిస్తున్నారని, దీంతో ఉద్యోగులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రమాదవశాత్తు ఉద్యోగులు మరణిస్తే రూ 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లిస్తుందని, అదేవిధంగా తెలంగాణలో అమలు పర్చాలని వారు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, సురేంధర్, వెంకట్‌రెడ్డి, జనార్ధన్, రాజు, ఎస్టీ, ఎస్సీ సంఘం నాయకులు దేవిసింగ్, భీంరావు, టీయుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సీఆర్‌పీలు బి.శ్రీధర్‌కుమార్, పి.నర్సింలు, వెంకటరామాగౌడ్, శంకర్‌గౌడ్, వరలక్ష్మి , ఐఆర్‌పీ చిన్న సాయిలు, సునీల్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజు, పీటీఐ ప్రతాప్, భూమయ్య, పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

## ఎస్‌పి డివి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి డివి శ్రీనివాసరావు శనివారం నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పలు కేసుల గురించి ఉన్నతాధికారులను అడిగి తెలుసుకుని వీలైనంత తొందరగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని, కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని తెలిపారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా నడుచుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిషేధిత గంజాయి, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి ఆర్ ప్రభాకర్ రావు, డిస్‌పిలు కరుణాకర్, రామానుజం, కాజా మహిముద్దీన్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా శాఖధికారిని కలిసిన సి.పి.ఎస్ .కృష్ణారావు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాకు బదిలీ పై వచ్చిన నూతన విద్యాశాఖధికారిని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సి.పి.యస్ కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.జిల్లాలో విద్యాభివృద్ధికి తోడ్పడుతామని,పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను మళ్ళీ మొదటి స్థానం లో నిలపడానికి కృషి చేస్తామని తెలిపామని అన్నారు.కష్టపడి పని చేయాలని డి.ఈ.ఓ సూచించారని అన్నారు.ఆయన వెంట నాయకులు సిర్పూర్ సత్య నారాయణ,పంతిక రేవంత్,జాదవ్ తానాజీ తదితరులు ఉన్నారు.

# బిల్లా రంగాలు వస్తారా ? తోడు దొంగలు వస్తారా ?



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** గత కొన్ని రోజుల టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా టీఆర్ఎస్ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అబద్ధాలు మాట్లాడితే అవి నిజం కావని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విడతల వారిగా నెరవేరుస్తూనే ఉందన్నారు. గ్రామాల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ వేయలేదని చెప్పినా టీఆర్ఎస్ నాయకుల తప్పుడు మాటలతో రైతులు భయంతో వారి పంటను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకునేలా చేశారని, ఇప్పుడు ప్రభుత్వం బోనస్ ఇస్తున్న సందర్భంలో టీఆర్ఎస్ నాయకులు ముఖం చాటేశారన్నారు. టీఆర్ఎస్ నాయకులకు సిగ్గు, దమ్ము ఉంటే ప్రభుత్వం చేసిన పథకాల అములుపై అభివృద్ధిపై చర్చకు రావలని సవాల్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, అక్రమ్, గోపి, వేణురాజ్, రత్నాకర్, నరేందర్‌గౌడ్, సంతోష్, శ్రీనివాస్, చిన్నరాజేష్, ప్రీతం, వినయ్, సుభాష్, మహేందర్, సాయికిరణ్, హరీష్, చింటూ పాల్గొన్నారు.

# దొంగల హల్‌చల్

**ప్రజాపక్షం/బోధన్ః** బోధన్ పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు. పట్టణంలోని ఆఛన్‌పల్లిలో నివాసముంటున్న యాదమ్మ అనే మహిళ ఇంట్లో దొంగలు చొరబడి ఇల్లును గుల్ల చేశారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో బోధన్ టౌన్ సీఐ వెంకట్ నారాయణ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధిత మహిళ యాదమ్మ తెలిపిన వివరాల ప్రకారం తను శక్కర్ నగర్‌లోని తన కొడుకు దగ్గరికి నవంబర్ 28న గురువారం వెళ్లానని, ఇంట్లో లేని సమయాన్ని చూసి దొంగలు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఐదు తులాల బంగారం, 40తులాల వెండి, రూ.ఐదు వేల నగదు అపహరించుకుపోయారని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకట్ నారాయణ తెలిపారు.

## అంటరానితనం నిర్మూలన అందరి బాధ్యత

### తహసీల్దార్ వాసంతి

**ప్రజాపక్షం/రామగిరి :** గ్రామాలలో అంటరానితనాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అని తాసిల్దార్ వాసంతి అన్నారు. శనివారంకమాన్పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ తెగల జాతులపై గ్రామంలో అంటరానితనం, దేవాలయాల ప్రవేశం, రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందా, పబ్లిక్ కొలాయిల వద్ద అస్పృశ్యత కొనసాగుతుందా.. ఇలా ఈ అంశాల గురించి సమావేశంలో చర్చించారు. గ్రామాలలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కులమత భేద తారతమ్యం లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని ఎవరైనా కుల మతాలను ప్రేరేపిస్తే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. స్రవంతి, కార్యదర్శి ములుమూరి తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ రహీమ్, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామీ, భూపెల్లి మల్లేష్ లతో పాటు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..

### ఎస్ఐ సాగర్

**ప్రజాపక్షం/జైనూర్ :** వాహన చోదకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని జైనూర్ ఎస్ఐ సాగర్ అన్నారు. శనివారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని దుబ్బగూడ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఆటోల్లో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, వాహనదారులు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు కలిగి,భద్రతనియామాలుపాటించాలని సూచించారు.ఈతనిఖీల్లోపోలీసుసిబ్బంది ఉన్నారు.

## ఆమె చేసిన సేవలు గణనీయం

**ప్రజాపక్షం/రామగిరి :** 24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి లో ఆమె చేసిన సేవలు ఘననీయమని పెద్దపల్లి జిల్లా హెచ్.ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్ అన్నారు. శనివారం రామగిరి మండలం బేగంపేట జెడ్ పి హెచ్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అల్లం లూర్దు మేరిని పదవీ విరమణ కార్యక్రమం స్థానిక ఉపాధ్యాయుడు మల్కా రామకృష్ణారావు అధ్యక్షతన జరగగా, మల్లేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రతి పాఠశాలలో ఆమె చేసిన సేవలను కొనియాడి ఉద్యోగ విరమణ అనంతరం ఆమె శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు కొమురయ్య ఇరుగరాళ్ల ఓదెలు, దాసరి లక్ష్మి , టి.విమల హెచ్.ఎం లు తూము శోభన్ రావు,లక్ష్మి, పద్మారాణి,మోసం శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చంద్రకళ పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ ఒకటవ తేదీన విజయోత్సవాలలో భాగంగా జిల్లాలోని 739 పాఠశాలలలో సంబంధిత మండల విద్యాధికారుల ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా జిల్లాలోని 739 పాఠశాలలకు గాను 446 పాఠశాలలలో 17 కోట్ల 74 లక్షల రూపాయల నిధులతో పనులు చేపట్టి 90 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఒప్పంద పద్ధతిన 58 ఉపాధ్యాయ ఖాళీలలో 28 భర్తీ చేయడం జరిగిందని, డి. ఎస్. సి. ద్వారా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పని చేయుచున్న వారు రెగ్యులర్ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున ఏర్పడిన ఖాళీలతో పాటు క్యారీ ఫార్వర్డ్ ఖాళీలు త్వరలో నోటిఫికేషన్ ద్వారా నింపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో నాన్ టీచింగ్ ఖాళీలు 46 ఉన్నాయని, ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం మండల పరిధి యూనిట్ గా తీసుకొని సదరు మండల కమిటీ ద్వారా ఖాళీలు నింపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో సన్న బియ్యం పథకం ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను చదువుతున్న విద్యార్థుల హాజర నమోదును ఫేస్ రికగ్నైజేషన్ ఆప్ ద్వారా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 15 మండలాలలో రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మోడల్ లైబ్రరీలు ప్రారంభించడం జరిగిందని, 106 మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో లైబ్రరీ రాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, 621 మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలు అందజేయడం జరిగిందని తెలిపారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి మొబైల్ సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా జరుపుకున్నా రైతుల పండుగ కార్యక్రమం..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామ పంచాయతీ లో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు సత్తనపల్లి గ్రామంలోని రైతు వేదిక కార్యాక్రమంలో నిర్వహించిన రైతుల పండుగ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం రైతున్నలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతుల పండుగ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందనే నిదర్శనం.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు మరింత మద్దతు అందిస్తూ రైతుల పండుగ కార్యక్రమానికి కీలక ప్రాత పోషించారు.ఈ కార్యక్రమాన్ని టీవీలో లైవ్ ద్వారా చూసి రైతన్నలతో ఆనందాన్ని పంచుకున్నాం,అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్,మండల అధ్యక్షుడు ధోనికెనీ దయానంద్,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, కౌన్సిలర్ పరిమి సురేష్,పి.ఎ.సిఎస్ చైర్మన్లు అమంద శ్రీనివాస్,ఇప్ప శ్రీనివాస్,నాయకులు తోట సత్యం,జంగిలీ శంకర్ సత్తనపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న రైతన్నలు ప్రభుత్వ ప్రోత్సాహంపై హర్షం వ్యక్తం చేశారు.ఇలాంటి కార్యక్రమాలు రైతుల ఆర్థిక సామాజిక స్థితి అభివృద్ధికి పునాది వేస్తాయి అని వారు అన్నారు.

## దర్గా... కబ్జా...! , ఎమ్మార్సీ ఎదుట అక్రమ కట్టడం!!



**ప్రజాపక్షం/గోదావరిఖని:**రామగుండం పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట ఖాళీ స్థలంలో అక్రమ కట్టడం చేపడుతున్నారు. ఈ స్థలంలో ఎమ్మార్సీ కార్యాలయానికి ప్రహరీ నిర్మించాల్సి ఉంది. కొందరు ఈ స్థలాన్ని ఆక్రమించి రేకులతో రెండు గదులను నిర్మిస్తున్నారు. గదులకు షట్టర్లు బిగిస్తున్నారు. పైగా ఈ నిర్మాణంతో వెనుకాల ఉన్న ఇండ్లకు దారి లేకుండా పోతుందని, ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు చేపట్టవద్దని చెప్పిన అక్రమార్కులు వినడంలేదని రామగుండం ఇన్‌ఛార్జి ఎంఈవో చంద్రయ్య తెలిపారు. పునాది దశలోనే నిర్మాణం ఆపాలని కోరిన వినలేదని, రామగుండం తహసీల్దారుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా, అక్రమ కట్టడం నిలిపివేయాలని తహసీల్దారు రెండుమార్లు హెచ్చరించిన పక్షం రోజులుగా ఈ నిర్మాణం మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న ఈ అక్రమ కట్టడాన్ని వెంటనే తొలగించాలని ఎంఈవో చంద్రయ్య కోరుతున్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**ప్రజాపక్షం /ముత్తారం :** కుష్టువ్యాధి నిర్మూలకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ అమరేందర్ రావు అన్నారు.శనివారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం,కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమ కార్యక్రమాన్ని ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు సర్వే, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ డిసెంబర్ రెండో తేదీ నుండి 15 తారీకు వరకు కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపులో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ముత్తారం మండల పరిధిలోని సబ్ సెంటర్ పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు ఉదయం ప్రతి ఇంటింటిని సందర్శించడం జరుగుతుందన్నారు. లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చని, మైక్రో బాక్టీరియాలేప్రీ అనే సూక్ష్మ క్రిముల ద్వారా సంక్రమించే వ్యాధి అన్నారు. వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మిర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టవచ్చన్నారు. అలాగే అనుమానమైన మచ్చలు ఉన్నట్లయితే ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బందికి లేదా డాక్టర్ ని సంప్రదించాలని డాక్టర్ అమరేందర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు సిబ్బంది ఉన్నారు.

## రైతు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి :సిపిఎం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :**లోకేశ్వరం మండలంలోని పుష్పూరు గ్రామంలోని సిపిఎం బృందం డిపోశెట్టి ముత్తన్న ప్రసాద్ పోతన్న రాజు వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై పరిశీలన చేసి కీలక అంశాలను గుర్తించారు.మ్యాచర్ 16 శాతం ఉండడంవల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని వరి నిల్వ చేయడం వల్ల 810 శాతం గా తగ్గడం బరువు వక్కువగా రావడం వల్ల రైతులు నష్టపోతున్నారని కొన్ని చోట్ల 42 కిలోలు తీసుకొని 40 కిలోలుగా మాత్రమే నమోదు చేస్తున్నారని అధిక కటింగ్ చేయడంతో రైతులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.లారీలు అందుబాటులో లేక తూకం వేసిన ధాన్యం కేంద్రాల్లో నిల్ల చేయబడుతుందని రైతులకు చెల్లింపుల ఆలస్యానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.సన్న వడ్లకు బోనస్ 500 ఇవ్వాలని తెలియజేశారు.అధికారులు నాయకులు ప్రభుత్వం ఈ సమస్యలపై తక్షణం చర్యలు తీసుకోవాలని సిపిఎం ఏరియా ముథోల్ కమిటీ తెలియజేశారు.

## కురుమ సంఘం అడహక్ కమిటీ నియామకం

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అడహక్ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గె మల్లేశం (ఎమ్మెల్సీ) శనివారం కరీంనగర్‌లో ప్రకటించారు. ఈ కమిటీలో కడారి అయిలయ్య, బీర్ల బీరయ్య, ఎల్లపల్లి లచ్చయ్య, చేత్కూరి రాములు, కర్రె ప్రవీణ్ కుమార్, యెగుర్ల అశోక్, ఆగిత రవీందర్, కర్రె రాజు, జూలపల్లి రఘునందన్, ఏనుగుల రాజ కొమురయ్య, మ్యాకల నర్సయ్య, పోలె గట్టయ్య, బైరి మల్లయ్య, నీల పద్మ కుమారస్వామి, పెద్ది రజిత భీమరాజు లు నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం వారికి అందజేశారు.

## మృతురాలి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** పెద్దపులిదాడిలో మృతిచెందిన లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు 5 ఎకరాల భూమి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యామ్‌రావు డిమాండ్ చేశారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులకు శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు మాట్లాడుతూ అటవీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పెద్దపులి దాడిలో ఆడబిడ్డ మరణించిందని అన్నారు. గతంలో కూడా అటవీ అధికారులు రక్షణ చర్యలు తీసుకోకపోవడం, నిఘాను పెంచకపోవడం, చెక్‌పోస్టులు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పునావృతం అవుతున్నాయని అన్నారు. త్వరగా పులిని పట్టుకొని సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు ఫారెస్టు ఆఫీసు ముట్టడిస్తామని తెలిపారు. ఆయన వెంట మాలీ సంఘం నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## ఉత్తమ పారిశ్రామిక వ్యాపారవేత్తగా అవార్డు అందజేత



**ప్రజాపక్షం/పాలకుర్తి:**పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన ప్యాక్స్ మాజీ చైర్మన్ మల్క రామస్వామి ఉత్తమ పారిశ్రామిక వ్యాపారవేత్తగా అవార్డు అందుకున్నారు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(బిఐసిసిఐ) ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 20 మందిని ఎంపిక చేసి ఈ అవార్డులను అందజేశారు. శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి టిహబ్‌లో జరిగిన కార్యక్రమంలో రామస్వామికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఈ అవార్డు అందజేశారు. శ్రీధర్‌బాబు తోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ ఈటల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూధనచారి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిలు రామస్వామిని అభినందించారు.